విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 08, జూన్ 2025

రైళ్లను పునరుద్ధరించాలి

విశాలాంధ్ర - డోన్ : కరోనా సమయంలో రద్దు చేసిన ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను తక్షణమే పునరుద్ధించాలి. సీపీఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. కరోనా సమయములో ప్యాసింజర్, ఎక్స్ ప్రెస్ రద్దు చేసిన రైళ్లను యధావిధిగా కొనసాగించాలని కోరుతూ పట్టణములోని రైల్వే స్టేషన్ దగ్గర రెండు రోజులపాటు ప్రజల సమీకరణ చేసి సంత కాల సేకరణ కార్యక్రమాన్ని సీపీఐ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ అధికారంలో వచ్చినటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం బడా కార్పొరేట్లకు ఆదా యం వచ్చే విధంగా వారికోసం కేంద్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేటు పరంగా చేయడానికి ఆయన కంకణం కట్టుకొని ఉన్నాడని,ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు వ్యక్తుల కట్టబెట్టడానికి ముందుకు వస్తున్నరన్నారు. 200 రైల్వే స్టేషన్లు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టిందని, రైల్వే స్టేషన్‌లని

అందంగా సుందరంగా ఏర్పాటు చేస్తున్నా డంటే బడా కార్పొరేటర్లకు అవి తెగ అమ్మడానికి, అని రంగురంగుల బిల్డింగులు ఏర్పాటు చేసి ప్లాట్ ఫారంలు కూడా మంచి ఖరీదైన గ్రానైట్ బండలుపరచి బేరాలకు కార్పొరేట్ శక్తులను రమ్మంటున్నారని వారన్నారు. ఇప్పటికే పార్లమెంటు సభ్యులకు సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం కూడా సమర్పిం చామని, అయినా ఇంతవరకు ఏమాత్రం కూడా స్పందన రాలేదు వారన్నారు. రోడ్డు సౌకర్యం లేకప్రజల సౌకర్యంతమైన రైలు తక్షణమే పునర్దించాలని, నూతనంగా ఏర్పడిన జిల్లా కేంద్రంలో నంద్యాల జంక్షన్ నుండి పలు జిల్లాల కేంద్రాల మీద నూతన రైళ్లను నడిపి ప్రజలకు సౌకర్యం కల్పించేం దుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చేస్తూ రైల్వే శాఖపై ఒత్తిడి తెచ్చేందుకు సీపీఐ ఆధ్వర్యంలో జరిగే ఆందోళన కార్యక్రమానికి ప్రజల సంపూర్ణం గా పాల్గొని జూన్ 9వ తేదీ రైల్వే ఎదుట జరిగే ధర్నాలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి,డోన్ మున్సిపల్ చైర్మన్ రాజేష్, వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లికార్జు రెడ్డి, కౌన్సిలర్ శాదిక్, రమణ, నాగేంద్ర, పెయింటర్ బాబు సంపూర్ణగా మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, కె.రాధాకృష్ణ, సీపీఐ సర్పంచ్‌లు లెనిన్ బాబు, జె.రవి మోహన్ పట్టణ కార్యదర్శి మోట రాముడు, జిల్లా సమితి సభ్యుడు ఎస్ పులి శేఖర్, మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ సహాయ కార్యదర్శి పుల్లయ్య, రామ్మోహన్, చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్, మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మీదేవి, అమృత రెడ్డి, మాధవి, ఏఐటీయు సీ నియోజకవర్గ కార్యదర్శ అబ్బాసు, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : తనపై అసత్య ఆరోపణలు చేసిన ఏఎస్ఆర్ చికెన్ సెంటర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కిషోర్ అన్నారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆళ్లగడ్డలో శుక్రవారం చికెన్ సెంటర్‌లో శాంపిల్స్ కోసం వెళ్లిన తమ సిబ్బంది, వెటర్నరీ శాఖ అధికారుల విధులను అడ్డుకొని ఏఎస్ఆర్ చికెన్ సెంటర్ నిర్వాహకులు వ్యవహరించిన తీరు పై మున్సిపల్ కమిషనర్ కిషోర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను లంచం అడిగినట్లు ఫేక్ ఆడియోలు చికెన్ సెంటర్ నిర్వాహకులు సృష్టించారని ఆయన ఆరోపించారు. తాను ఏప్రిల్ 14 (అంబేద్కర్ జయంతి) రోజున ప్రొద్దుటూరు కు రమ్మని చెప్పినట్లు ఫేక్ ఆడియోలు తయారు చేశారన్నారు. ఏప్రిల్ 14న తాను తమిళనాడు రాష్ట్రంలోని రాయవేలూరులో అనారోగ్యముకు సంబంధించిన ట్రీట్మెంట్ కు వెళ్లడం జరిగిందన్నారు. ట్రీట్మెంట్ కి వెళ్లిన తాను ప్రొద్దుటూరుకు అదే రోజు వచ్చి వారి తో మాట్లాడమని ఎలా అంటామని కమిషనర్ కిషోర్ తెలిపారు. శాంపిల్స్ కోసం

వెళ్లిన అధికారులను దౌర్జన్యంగా తోసి క్రిమి కీటకాల పురుగుల మందు తీసుకొని మేము తాగుతామంటూ భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు, తనపై అబద్ధపు నిందారోపణలు చేసిన సదరు చికెన్ సెంటర్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కిషోర్ హెచ్చరించారు.

నిఘా నేత్రంలో డోన్

విశాలాంధ్ర - డోన్ రూరల్: ఇక నుండి డోన్ పట్టణం నిఘా నేత్రంలో ఉంటుందని ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు భవనాల శాఖా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం నూతనంగా నిర్మించిన డిఎస్పీ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన డ్రోన్ కెమరాలను ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే సుజాతమ్మ, రాష్ట్ర విత్తనాభివృద్ధి చైర్మన్ సబ్బారెడ్డితో కలసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అభివృద్ధిలో ముందుకు వెళ్ళడం వైసీపీ నాయకులకు నచ్చడం లేదనీ అందుకే బుగ్గన టీడీపీ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని తెలిపారు. పట్టణంలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ నిబంధనలువాటి నిర్వహణ గురించి డిస్పీ శ్రీనివాసులు వివరించారు. మన్నే సుబ్బారెడ్డి స్వగృహంకు వచ్చిన బిసి నీ కలవడానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆత్మకు శాంతి కలగాలి

విశాలాంధ్ర- బనగానపల్లె: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతిపట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి ప్రగాఢ సానుభూతి శనివారం ప్రకటనలో తెలిపారు. మంత్రి మాట్లాడుతూ గతంలో టీడీపీ నాయకుడిగా 1994లో విశాఖ 2 ఎమ్మెల్యేగా విజయం సాధించి విశాఖ అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. పల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

అంతర్జాతీయ వైద్య సదస్సులో నంద్యాల వైద్యుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఇటీవల బెంగళూరులో జరిగిన ఏడవ అంతర్జాతీయ ప్రత్యక్ష శస్త్ర చికిత్సల సదస్సులో రివిజన్ కొలీస్టీయటోమా ప్రత్యక్ష శస్త్ర చికిత్సపై ముగ్గురు జాతీయ స్థాయి చెవి శస్త్ర చికిత్సల నిపుణులు డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ సింగరి ప్రభాకర్, డాక్టర్ పలనియప్పన్‌లతో నిర్వహించిన చర్చకు నంద్యాలకు చెందిన మధుమణి నర్సింగ్ హెూమ్ చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిత్తలూరి మణిదీప్ సమన్వయకర్తగా వ్యవహరించారు. జాతీయ చెవి ముక్కు గొంతు వైద్య నిపుణుల సంఘం మాజీ అధ్యక్షులు డాక్టర్ విజయేంద్ర డాక్టర్ మణిదీప్‌కు ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు. అంతర్జాతీయ సదస్సులో సమన్వయకర్తగా పాల్గొని ప్రశంసా పత్రం అందుకున్న డాక్టర్ మణిదీప్‌కు ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, నంద్యాల అధ్యక్షులు డాక్టర్ మధుసూదనారావు, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి అభినందనలు తెలిపారు.

యాగంటి క్షేత్రంలో అధిక సంఖ్యలో భక్తులు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి ఉమామహేశ్వర స్వామిని దర్శించుకున్నారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పున ప్రారంభం కానున్నడంతో శనివారం, ఆదివారం సెలవు రావడంతో పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. దీంతో ఆలయ ఈవో బి చంద్రుడు క్యూలైన్ దగ్గర పరిశీలించి భక్తులకు సౌకర్యాలపై ఆరా తీశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామ సమీపంలోని కేపీజే పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2004-05 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులందరూ ఈ సమయంలో పాల్గొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని తమకు విద్య నేర్పిన గురువులను సత్కరించారు. దాదాపు 20 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తలసేమియా, గర్భిణీ స్త్రీల కోసం స్వచ్ఛందంగా 32 మంది పూర్వపు విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రామచంద్రారెడ్డి, కరస్పాండెంట్ సురేష్, సోమశేఖర్, విద్యార్థులు రాఘవ, నరేష్, మహమ్మద్, రమణ , అశోక్, మల్లేష్, చిరంజీవి, హుస్సేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీలో

ఉపాధి అవకాశాలు కల్పించాలి

విశాలాంధ్ర-బేతంచర్ల : పాణ్యం సిమెంట్స్ కార్మికుల న్యాయమైన సమస్యలను తక్షణమే చర్చించి పరిష్కరించాలని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు డిమాండ్ చేశారు. బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు శనివారం మండల కార్యదర్శి భార్గవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బేతంచెర్ల మండలం, సిమెంట్ నగర్ గ్రామంలో ఉన్న పాణ్యం సిమెంట్స్ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలకు భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) నంద్యాల జిల్లా సమితి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ ఫ్యాక్టరీ మీద ఆధారపడిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని, ఫ్యాక్టరీలో ఉపాధి లేకపోవడం ద్వారా స్థానిక యువత ఇతర దేశాలకు వలస వెళ్లి జీవనం గడుపుతున్నారని ఫ్యాక్టరీ నుండి యాజమాన్యం కోట్ల రూపాయలు సొమ్ము చేసుకొని స్థానికంగా ఉన్న యువతకు, పనిచేసే కార్మికులకు ఉపాధి లేకుండా రాజకీయ కారణాల చేత ఫ్యాక్టరీని మూత వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో పాణ్యం సిమెంటు పరిశ్రమ దేదీప్యమానంగా దేశ నలుమూలల నాణ్యమైన సిమెంటు అందించిన ఘనత ఫ్యాక్టరీ కి ఉందని అలాంటి పరిశ్రమ నేడు రాబందుల వంటి రాజకీయ నాయకుల కబంధ హస్తాలలో చిక్కుకొని మూత

పడిపోయి దినాస్థితికి దిగజారిపోయిందని పాలకులు యాజమాన్యం వారి రాజకీయ కారణాల చేత కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారని కార్మికుల సమస్యలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక శాసనసభ్యులు తక్షణమే ఫ్యాక్టరీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి కార్మికులకు న్యాయం చేయాలని ,ఫ్యాక్టరీ పై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీనీ నిలబెట్టుకోవాలని ఆ వైపుగా శాసనసభ్యులు ఆలోచన చేయాలని కోరారు,లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో కార్మికులను, వారి కుటుంబాలను, స్థానిక యువతను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

కథనానికి కదిలిన యంత్రాంగం

నెలకొన్న సమస్య.. (ఫైల్ ఫోటో)

రహదారిని పరిశీలిస్తున్న మంత్రి (ఫైల్ ఫోటో)

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎదురుగా జలమయమవుతున్న 544 డి జాతీయ రహదారికి సంబంధిత అధికారులు మరమ్మతులు చేశారు. మోస్తరు వర్షం పడ్డప్పుడల్లా జాతీయ రహదారిపై మోకాల్లోతునీరు నిలిచి చిన్న పాటి కుంటను తలపిస్తుండడంతో వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో సమస్యపై పలుమార్లు విశాలాంధ్ర పత్రికలో ప్రచురితం కావడంతో రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి రెండు వారాల కిందట మండల కేంద్రంలోని నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొని అనంతరం జలమయం అవుతున్న జాతీయ రహదారిని స్వయంగా పరిశీలించారు. సమస్యపై సంబంధిత అధికారుల అడిగి తెలుసుకుని వర్షపు నీరు నిలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు దెబ్బతిన లోతట్టు రహదారిని తొలగించి రెండు అడుగుల ఎత్తుతో కొత్త తారు రోడ్డును వేశారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారి మరమ్మత్తులు చేపట్టి కొత్త రోడ్డు వేయడంతో ప్రయాణికులు వాహనదారులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుతం కొత్త తారు రోడ్డు..

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దైవం పట్ల విశ్వాసానికి ప్రతీకగా నిర్వహించే బక్రీద్ పండుగను నంద్యాల పట్టణ ప్రజలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. నంద్యాల బొమ్మలసత్రం ఈద్గాలో మత గురువు మౌలానా మహబూబ్ భాష, భీమవరం ఈద్గాలో మౌలానా అబ్దుల్ హాది, ఎస్ఆర్బిసి ఈద్గాలో ముఫ్తీ మహమ్మద్ రఫీ, సాయిబాబ నగర్ ఈద్గాలో ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాష సిద్ధిఖీతో పాటు దాదాపు 20 మసీదులలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగకు ప్రత్యేక నమాజులు (ఈద్ - ఉల్- జుహ) చేశారు. నమాజుల అనంతరం ముస్లిం సోదరులు ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. అలాగే లతిఫియా మస్జిద్ లో బక్రీద్

పండుగ సందర్భంగా రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, టిడిపి మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ఈద్ నమాజ్ చదివించారు. ఈ సందర్భంగా ఆయన ఈ పవిత్రమైన బక్రీద్ పండుగ మన రాష్ట్రానికి శాంతిని, ఐక్యతను, అభివృద్ధిని తీసుకురావాలని, ప్రతి ఇంటిలో ఆనందాన్ని నింపాలని కోరుకుంటూ ముస్లిం సోదరులందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈద్గాల వద్ద దాదాపు 200 మంది పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేసారు. సాయిబాబనగర్ ఈద్గాలో ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ బాష సిద్ధిఖీ మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రవక్త సూచించిన ఆధ్యాత్మిక ధర్మ పతంలో జీవించాలని, ఓర్పు, సహనాన్ని పెంచుకొని స్వార్ధ బుద్ధిని విడనాడాలని సూచించారు. అందరు కలిసి మెలసి హిందువులైనా, క్రైస్తవులైనా, ముస్లింలైనా ఏక భావంతో ఉండాలని హిందు సోదరులరి కి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - చాగలమర్రి : మండల పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి. మండలంలోని చాగలమర్రి ,మద్దూరు, పెద్దవంగలి, చిన్న వంగలి, ముత్యాలపాడు, తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పట్టణం లోని ఈద్గా వద్ద ప్రభుత్వ ఖాజీ ముల్లా యూనస్ ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ సురేష్,పోలీస్ సిబ్బంది బందోబస్తు ను పర్యవేక్షించారు.

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ పండగను భక్తిశ్రద్ధల మధ్య జరుపుకున్నారు. శాంతి సహనం సోదరుభావం వెల్లివిరిసింది. శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామంలో మండల టిడిపి కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డిని ముస్లిం మైనార్టీ ప్రముఖులు కలిసి ఆత్మీయ ఆలింగనం చేసుకుని అభిమానాన్ని చాటుకున్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మైనారిటీల కుటుంబాలకు అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

మసీదులు, దివ్యజ్ఞాన మందిరం నుంచి ముస్లిం సోదరులు తక్బీర్ చదువుతూ సామూహికంగా ఈద్గా వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ మండలం ప్రభుత్వ ఖాజీ, పాత మసీదు ఇమామ్ హాజీ మహమ్మద్ జాఫర్ సాదిక్ బక్రీద్ పండగ గొప్పదనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో కొత్త మసీదు ఇమామ్ హాజీ నయీముల్లా, ఆళ్లగడ్డ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాష, ఆవాజ్ కమిటీ రాష్ట్ర సభ్యులు ముల్లా నిజాముద్దీన్, తాలూకా అధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనర్ బీరువాల భాష, ముస్లిం పెద్దలు జమాల్ వలి, హుస్సేన్ భాష, మహబూబ్ బాషా, చాక్లెట్ భాష , హకీమ్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : పట్టణంలోని ఆసార్ మజీద్‌లో బక్రీద్ పండుగ సందర్భంగా పేషూమామ్ మౌలానా ఖాళీక్ ముస్లిం సోదరులు అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు శుక్రవారం తెలిపారు. పేషూమామ్ మౌలానా ఖాళీక్ మాట్లాడుతూ ఈ పవిత్రమైన త్యాగం రోజున విభేదాలు తొలగి ఐక్యతతో ఉండాలని, త్యాగం, కరుణ, సహనానికి ప్రతీక ఈ బక్రీద్ పండుగ అని, ప్రతి ఒక్కరు కూడా ప్రవక్త యొక్క ఈ మూడు నియమాలు ఆచరిస్తూ స్నేహభావంతో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా ఆసార్ మజీద్ ముత్తవల్లి రహంతుల్లా, సిమెంట్ ఖదీర్, మాలిక్, అమ్మల్లా, షాషావలి, అందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - బనగానపల్లె : మహెూన్నత త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను శనివారం మండల వ్యాప్తంగా పట్టణంలో ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయాన్నే వర్షం పడడంతో ముస్లిం మత పెద్దల సూచనల మేరకు ముస్లిం సోదరులు మసీదులలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం ముస్లింలు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ దుగ్గిరెడ్డి పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పర్వదిన వేడుకలను ఆళ్లగడ్డలో ముస్లింసోదరులు ఘనంగా జరుపుకున్నారు.. శనివారం ఉదయం లింగందిన్నె రోడ్డులో ఉన్న ఈద్గాకు చేరుకొని వేడుకలు జరుపుకున్నారు.. స్థానిక

విశాలాంధ్ర- రుద్రవరం : మండలం కేంద్రంతో పాటు పలు గ్రామాలలో శనివారం ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పవిత్ర త్యాగాలకు ప్రతీకగా ఈ పండుగను ఈదుల్.. అజహా,ఈదుజ్జుహా బక్రీద్ అని కూడా అంటారు.బక్రీద్ సందర్భంగా సాంప్రదాయబద్ధంగా నూతన వస్త్రాలను ధరించి మహమ్మదీయ సోదరులు స్థానిక జామియా మసీదు నుండి సామూహిక ప్రార్థనలు చేస్తూ ఈద్గా కు వద్దకు చేరుకున్నారు. అనంతరం మత గురువు బోధనలు బోధించారు. ముస్లిం సహెూదరులు బక్రీద్ పండుగ సందర్భంగా ఒకరికొకరు ఆలింగణం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవియన్స్ డే నిర్వహణ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పోలీసు కార్యాలయంలో పోలీసు గ్రీవియన్స్ డే నిర్వహించారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు ఆయా విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 13 మంది పోలీసు సిబ్బంది వారి ట్రాన్సుర్, మెడికల్ గ్రౌండ్స్, రిక్వెస్ట్ బదిలీల గురించి జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను విని, వారి సమస్యలకు తగిన పరిష్కారం చూపుతామని సిబ్బందికి భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తూ సిబ్బంది సమస్యల పరిష్కరానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పోలీస్ వెల్ఫేర్ డే కార్యక్రమంలో సిబ్బంది వారి సమస్యలను నిర్భయంగా తెలియజేసుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

అహెూబిలంలో ఎలక్ట్రికల్ శాఖ చీఫ్ ఇంజనీర్ పూజలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహెూబిలంలో శనివారం ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి చీఫ్ ఇంజనీర్ ఆదిశేషయ్య కుటుంబ సమేతంగా సందర్శించి శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. దిగువ అహెూబిలం క్షేత్రంలో దేవస్థానం ప్రధానార్చకులు కీడాంబి వేణుగోపాలన్ స్వామి ఆయన గోత్రనామాలతో పూజలు నిర్వహించి నవ నరసింహస్వామి వారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ విద్యుత్ శాఖ ఇన్చార్జి ఏ.డి.ఈ రమేష్ కుమార్, ఏ.ఈ. వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పిఎం సూర్యఘర్ లక్ష్యాలను చేరుకోవాలి : పిఎం సూర్య ఘర్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని ఎలక్ట్రికల్ శాఖ చీఫ్ ఇంజనీర్, నంద్యాల జిల్లా నోడల్ అధికారి ఆదిశేషయ్య విజ్ఞప్తి చేశారు. పీఎం సూర్యఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునే వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం 78 వేల రూపాయలు సబ్సిడీగా ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయులకు మోసం

విశాలాంధ్ర - చాగలమర్రి : ఉపాధ్యాయులకుమాన్యువల్ పద్ధతి ద్వారా బదిలీలను చేపడతామని మాట ఇచ్చిన విద్యాశాఖ అధికారులు వెబ్ కౌన్సిలింగ్కు సన్నద్ధం చేయడం ఉపాధ్యాయులను మోసగించడమేనని ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు మస్తాన్ వలి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీ రిక్వెస్ట్ పెట్టుకున్న వారికి కంపల్సరీ అని రావడం వల్ల వేరే ఆప్షన్ పెట్టుకోలేక నష్టపోయారన్నారు. చాలామంది ఉపాధ్యాయులకు మంచి స్థానాలు వచ్చేవారికి మారుమూల ప్రాంతాలు వచ్చాయన్నారు. నష్టపోయిన ఉపాధ్యాయులందరూ మాన్యువల్ కౌన్సిలింగ్ కు మద్దతు పలకాలని వారు కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పులను సరిదిద్దాలని కోరారు. ఆదివారం డీఈఓ కార్యాలయం వద్ద ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగిందని కావున ఎస్ జి టి ఏసులో భారీగా తరలి వచ్చి ప్రభుత్వ మొండి వైఖరిని విడనాడి మాన్యువల్ పద్ధతి ద్వారా ఎస్ జి టి బదిలీలు చేపట్టినంత వరకు ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో ఎస్టీయూ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం

విశాలాంధ్ర -పత్తికొండ: ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫల మయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. శనివారం మండలంలోని కొత్తపల్లిలో సీపీఐ శాఖ మహాసభలను ఘనంగా నిర్వ హించారు. ముందుగా పార్టీ పతా కాన్ని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావస్తుందని రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేల రూపాయలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరం తరం ఉద్యమాలు చేపట్టే ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. మూడేళ్ల సారి సీపీఐ మహాసభలు నిర్వ హించడం జరుగుతుందన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్క రించుకొని జిల్లావ్యాప్తంగా శాఖ మహాసభలు, మండల మహా సభలు ఘనంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అనంతరం కొత్తపల్లి గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు బొజ్జప్ప, మద్దిలేటిలను సన్మానించారు.

నూతన కమిటీ ఎన్నిక: కొత్తపల్లి సీపీఐ శాఖ నూతన కార్యదర్శిగా కలపరి హనుమంతు, సహాయ కార్యదర్శిగా కట్టి గొరక గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, నాయకులు గిడ్డయ్య గౌడ్, బొజ్జప్ప, మద్దిలేటి, రామాంజనేయులు, జోహారాపురం కాశీ తదితరులు పాల్గొన్నారు.

భక్తి, శ్రద్ధలతో బక్రీద్ ఈద్‌ముబారక్

విశాలాంధ్ర - ఆదోని : ముస్లింల పవిత్రమైన బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధల మధ్య మసీదుల్లో ప్రత్యేక నమా జులు ఆచరించి ఘనంగా జరుపుకున్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని మసీదుల్లో ముస్లిం మైనార్టీలు ఉదయం నుండే ప్రత్యేక నమాజులు ఆచరించి మానవాళి కోసం దువా చేశారు. త్యాగానికి ప్రతీకగా నిలిచిన బక్రీద్ పండగ రోజు ముస్లింలు కుర్బా నీలు చేసి బంధుమిత్రులకు, పేద ముస్లిం మైనార్టీలకు మాంసాన్ని పంచి పండుగ ప్రత్యేకతను చాటుకున్నారు. పండుగ సందర్భంగా వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారి వేయకుండా మున్సిపల్ కమిషనర్ కృష్ణ ప్రత్యేక చొరవ తీసుకొని కుర్బానీలు చేసే వారికి ప్రత్యేకంగా ప్లాస్టిక్స్ అంచులను అందజేసి శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించారు. బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మానవాళి ప్రేమానురాగాలతో మెలిగి, ఆయురా రోగ్యాలతో ఉండి మంచి వర్షాలతో మంచి పంటలతో అందరి జీవితాల్లో వెలుగులు రావాలని బక్రీద్ పండుగ సందర్భంగా మసీదుల్లో ప్రత్యేకంగా దువా చేశారు. పండుగ సందర్భంగా ముస్లిం మైనార్టీలు ఒకరిని ఒకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర - సి.బెళగల్ : బక్రీద్ పండగ అంటేనే త్యాగానికి ప్రతీక అని త్యాగబుద్ధి కలిగిన వారే దైవ కృపకు పాత్రుల వుతారని ముస్లిం సోదరులు అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని ముస్లిం సోదరులు గ్రామాలలో బక్రీద్ పండుగ సందర్భంగా ప్రార్థన నిర్వహించి ఘనంగా జరుపుకున్నారు. ఈ బక్రీద్ పండగ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ ముబారక్ అని త్యాగ బుద్ధిని, నిజమైన భక్తిప్రవత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ తెలియజేస్తోందని వారు తెలిపారు. ముస్లిం సోదరులు నమాజ్ చదువుకొని ఒకరికొకరు అలింగనం చేసుకున్నారు. ఈ బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్ఎం భాష, సి బెళగల్ ఉపసర్పంచ్ ఇబ్రహీం. బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.

విశాలాంధ్ర - పెద్ద కడబూరు : మండల పరిధిలోని కల్లు కుంట, మేకడోణ, చిన్నతుంబళం, బసల దొడ్డి, హెచ్.మురవణి, పెద్దకడబూరు తదితర గ్రామాల్లో శనివారం ముస్లీం సోదరులు బక్రీద్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ముస్లీం సోదరులు నూతన దుస్తులు ధరించి ఆయా గ్రామాల శివారుల్లో ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పెద్దకడబూరులోని ముస్లీం సోదరులు వస్తాదులు అబ్దుల్ రహమాన్, అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లీం పెద్దలు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - ఆస్పరి: మండల కేంద్రంలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లింలు శనివారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భం గా ఆదోని రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గరలో ఉన్న ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. అంతకు ముందు మసీదు నుండి మెయిన్ బజార్ మీదుగా ముస్లింలు ర్యాలీగా ఈద్గాకు చేరుకున్నారు. అనంతరం ముస్లిం మత గురువు షేక్ ఇస్మాయిల్ ఖాదూరీ మాట్లాడుతూ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగం ఆదర్శనీయమన్నారు. ఇస్లాం సూచించిన సన్మార్గంలో నడిచి పేదలకు దాన ధర్మాలు చేయాలని, పేదరికంలేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. ముస్లిం మత పెద్దలు షేక్ సాహెబ్, ముల్లా అలీ, షేక్ ఇస్మాయిల్, షేక్ జాంషుర్ వలి, షేక్ ఖలీల్, షేక్ ఖాదర్, షేక్ మాబుసాబ్, వైసీపీ మైనార్టీ నాయకులు గఫూర్ వివిధ గ్రామాల నుండి వచ్చిన ముస్లింలు పాల్గొన్నారు.

తంగరడోణలో సీపీఐ శాఖ మహాసభ

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిధిలోని తంగరడోణ గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ సమావేశాన్ని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. ముందుగా గ్రామ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వ హించారు. ఈ మహాసభకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని, సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి సంపూర్ణ స్వాసంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీ సామర్థ్యంతో నిర్మించాలన్నారు. రాష్ట్రంలోనే కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ శాఖ కార్యదర్శి నల్లన్న, ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బడేసాబ్, రంగన్న, సీపీఐ నాయకులు రామాంజనేయులు, రాముడు, నాగరాజు, శేషప్ప, వెంకటేశు, ఓబులేసు, డీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు రంగప్ప, ఏఐవైఎఫ్ మండల నాయకులు సురేష, రాజు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు పులికొండలు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - పెద్దకడ బూరు: మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు ఎన్ఎం ఎస్ఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపి కైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రణీత్ కుమార్, సాయి అక్షయ, అర్చన, పార్థు, రాజు, రామ్ చరణ్, మోషన్న, వీరేంద్ర రెడ్డి, కైలాస్ నాథ్, గాయత్రి, ఖాజా బాషలు ఎన్ఎంఎస్ఎస్ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి ప్రతి ఏడాది రూ.12 వేల రూపాయలు చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ లభిస్తుందన్నారు. ఎన్ఎంఎస్ ఎస్‌లో ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

సప్లమెంటరీ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సప్లిమెంటరీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కర్నూలు నారాయణ విద్యా సంస్థల విద్యార్థిని, విద్యార్థులు జూనియర్ బైపిసి నందు ఎమ్. సహార 436 మార్కులు, జి.సరియు 436 మార్కులు, షేక్ బొంతల సనా 436 మార్కులు, ఎరమ్ రక్షాన్ 436 మార్కులు, షేక్ నసిఫా 436 మార్కులు, పోతినేని యశిత 436 మార్కులు సాధించారు. అంతేకాకుండా 435 మార్కుల పైన విద్యార్థి, విద్యార్థినిలు టి. సతీష్ రెడ్డి, కె. అభినయ, హురియా ఫలక్, ఎన్. మోహమ్మద్ రోహైల్, జి.వసంతి, జి.సాత్విక, బి.శ్రావ్యశ్రీ, షేక్. ఆయిషా సిద్ధికా, కె.వర్షిత, ఎస్.శేష్ ప్రీతి, షేక్ హుమేరా ముస్కాన్, రమ్య హర్షిత దాలు, షేక్. ఫాతిమా అఫ్రీన్, ఎం.సఫియా షేరీన్, కె.సాయి శ్రీగౌరి, షేక్ షహీరా, షేక్ ఫర్హా తబస్సుమ్ అత్యున్నత మార్కులు సాధించారు. ఈ సందర్భగా కర్నూలు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను, అధ్యాపకులను కళాశాలల నిర్వాహకులను అభినంచారు.

శ్రీ చైతన్య విజయప్రస్థానం.. ఇంటర్ ప్రథమ సంవత్సర సప్లమెంటరీ పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని శ్రీ చైతన్య కళాశాలల ఎ.జి.ఎమ్. మురళీకృష్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో బి.యశస్విని 467 మార్కులతో జిల్లాలో ప్రథమ మార్కును కైవసం చేసుకున్నారని తెలిపారు. కె.హర్షిత 466 మార్కులు, జి.అభిలాష్ 466 మార్కులు, ఎ.మరియమ్మ 466 మార్కులు, ఎం.ముజాహిద్ 466 మార్కులు, మనియార్ సబ్రీన్ బేగం 466 మార్కులు, ఎమ్. లిఖిత 466 మార్కులు, జి.లావన్య 466 మార్కులు, ఎస్.దేవవర్షిని రెడ్డి 466 మార్కులు, డి.గౌరి ప్రశాంత్ 466 లాంటి ఎన్నో ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు.

అర్జీల పరిష్కారం కోసం 1100కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జూన్ 09వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర - ఆదోని : మున్సిపల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ విభాగంలో పని చేస్తున్న కార్మికుల న్యాయ మైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు, సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, పట్టణ కార్యదర్శి వెంకన్న డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా విధులను బహిష్కరించి సమ్మెలో భాగంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మున్సి పల్ కాంట్రాక్ట్ కార్మికు లకు శనివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా చాలీ చాలని జీతా లతో పని చేస్తున్న కార్మి కులందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, 15ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. పురపాలక సంఘం పరిధిలో పైప్ లైన్ లీకేజీలు, వీధి దీపాల నిర్వహణ కోసం నిరంతరం పనిచేస్తున్న కార్మికుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు మధిర ఎల్లప్ప, రిలే నిరాహార దీక్షలో కాంట్రాక్ట్ కార్మికులు పీరా సాహెబ్, సోమన్న, అహ్మద్, భరత్, ఈరన్న, రామాంజ నేయులు, ఆంజనేయులు, కుమార్, కర్రెప్ప, శరత్, శంకర్, మహమూద్, బసవరాజ్ పాల్గొన్నారు.

టీజీ ఉప ముఖ్యమంత్రికి కాంగ్రెస్ నాయకుల ఘన స్వాగతం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, ఏఐసీసీ శాశ్వత ఆహ్వానితులు గిడుగు రుద్రరాజుకు నంద్యాల డీసీసీ అధ్యక్షులు జె.లక్ష్మీ నరసింహ యాదవ్, కర్నూల్ సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని బాష ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. శనివారం నంద్యాల జిల్లా విన్నాపురం సోలార్ పవర్ ప్లాంట్ పర్యవేక్షణకు కర్నూల్ మీదుగా వెళుతున్న భట్టి విక్రమార్కకు ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పుల్లూరు టోల్ ప్లాజా వద్ద పూలమాలలతో, శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. గుండ్రేవుల ప్రాజెక్టును త్వరగా పూర్తిచేస్తే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు నీటి కష్టాలు తీరుతాయని ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని అనంతరత్నం మాదిగ భట్టి విక్రమార్కకు వినతిపత్రం సమర్పించారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎమ్మెల్సీ ఎం.సుధాకర్ బాబు, పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేంద్ర నాయుడు, నంద్యాల డిసిసి ప్రధాన కార్యదర్శి రజాక్ వలి కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, జిల్లా కిసాన్ సెల్ మాజీ అధ్యక్షులు పోతుల శేఖర్, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎస్.సుంకన్న, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, కర్నూల్ మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు బి.హైమావతి, గోవిందు, తిరుపాలు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలు శనివారం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మే నెల 5 నుంచి 20 తారీకు వరకు పరీక్షలు నిర్వ హించారు. 1104 పరీక్ష కేంద్రాలను స్పాట్ వ్యాల్యూషన్ 13 శిబి రాలను ఏర్పాటు చేశారు 19 తారీకు నుంచి 29 వరకు నిర్వ హించారు. జిల్లా వ్యాప్తంగా మొదటి, రెండో సంవత్సరం అడ్వాన్స్ పరీక్ష ఫలితాలను ఇంచార్జ్ ఆర్ఐఓ కె.సురేష్ బాబు తెలిపారు.

ఎన్ఎంఎంఎస్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - నందవరం: ముగతి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్ఎంఎంఎస్ 2024లో పరీక్షల్లో సత్తా చాటారు. పాఠశాలలోని 12 మంది విద్యార్థులు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాలు, ప్రతి సంవత్సరం రూ.12 వేలు చొప్పున మొత్తం రూ.48 వేలు స్కాలర్‌షిప్‌గా పొందబోతున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మంచి బోధన అందించిన ఉపాధ్యా యులు కె.వరలక్ష్మి, ఎ.మాధవి లత, ఎస్.పరుశురాముడు మెంటార్లు విద్యార్థులకు వంద రోజులకుపైగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. అంకితభావం విద్యార్థుల విజయానికి బలమైన మద్దతుగా నిలిచిందని కొనియాడారు. ప్రిన్సిపల్ ఎ.చంద్రశేఖర్ శిక్షణ కు అన్ని విధాల సహకారం అందించారన్నారు. ఎన్ఎంఎంఎస్ ప్రతిభ కనబరిచిన సరోదే శ్రీవర్ష, జి.వీరేష్, ఎం.మధుసూదన్, గొల్ల భార్గవి, గణచారి ఆకాష్, చాకలి శిరీష, వడ్ల వైష్ణవి, బోయ శేఖర్, గొల్ల విజయ్ కుమార్, చాకలి తారకేష్, ఈడిగ వెన్నెల, మాచిపోగు దీపిక లను ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ మండలం పడకండ్ల గ్రామ సమీపం లోని కేవీజే పాఠశాలలో శనివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. 2004-05 పదో తరగతి బ్యాచ్ విద్యార్థు లందరూ ఈ సమయంలో పాల్గొని గత జ్ఞాపకాలను నెమరు వేసుకొని తమకు విద్య నేర్పిన గురువులను సత్కరించారు. పూర్వ విద్యార్థులు తలసే మియా, గర్భిణీ స్త్రీల కోసం స్వచ్ఛందంగా 32 మంది పూర్వపు విద్యా ర్థులు రక్తదానం చేశారు. పాఠశాల హెచ్ఎం రామచంద్రారెడ్డి, కరస్పాండెంట్ సురేష్, సోమశేఖర్, విద్యార్థులు రాఘవ, నరేష్, మహమ్మద్, రమణ, అశోక్, మల్లేష్, చిరంజీవి పాల్గొన్నారు.

కరోనాలో రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి : సీపీఐ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కరోన సమయంలో రద్దుచేసిన రైళ్ళను పునరుద్దరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జీ చంద్రశేకర్, నగర సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు గుత్తి పెట్రోల్ బంకు వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరం నుండి విజయవాడకు, విజయవాడ నుంచి కర్నూలుకు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళు నడపాలన్నారు. తిరుపతి నుండి కర్నూలుకు కర్నూలు నుండి తిరు పతికి ట్రైన్ ట్రైన్లు నడపాలన్నారు. గతంలో కరోనా సమయంలో రద్దయిన ప్యాసింజర్ రైలు అన్ని తిరిగి అవే సమయానికి నడపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంబంధించి అన్ని కార్యాలయాలు, విద్యాసంస్థలు విజయవాడలో ఉండటం వలన కర్నూలు నగరం నుంచి విద్యార్థులు చాలామంది గుంటూరు విజయ వాడ తదితర ప్రాంతాలనుండి వేల సంఖ్యలో పోవడం రావడం జరుగుతుందన్నారు. వీరందరూ మధ్య తరగతి కుటుంబానికి చెందిన వారేనన్నారు. డోన్ - గుంతకల్లు మీదుగా ముంబైకి రాను పోను నేరుగా ఎక్స్ప్రెస్ రైలు నడపి ఈ ప్రాంత ప్రజల సౌకర్యం కల్పించాలని, డెమో ట్రైన్లలో లెట్రిన్ బాత్రూంలో ఉండే విధంగా చూడావలన్నారు. పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు మల్లన్న, సీనియర్ నాయ కుడు గిడ్డయ్య ఆచారి, మహేష్ బాబు, ప్రసాదు, టీవీ9 మహేష్ ,రామాంజనేయులు, రాముడు, మారుతీ నగర్ మహేష్, రమేష్, బాబురావు, వెంకటేష్, రాజ్ కుమార్, బి.రామ్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. కరోనా సమయంలో రద్దుచేసిన ప్యాసింజరు, ఎక్స్‌ప్రెస్ రైళ్ళను తక్షణమే పునరుద్దరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.జగన్నాథం డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు నగర సమితి ఆధ్వర్యంలో ఆర్ఎస్ రోడ్డు కూడలి నందు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు ఎమ్. బీసన్న. ఎస్.గిడ్డమ్మ.నల్లన్న. అశోక్. ఏసన్న.రాముడు తదితరులు పాల్గొన్నారు.

రైళ్లను తక్షణమే పునరుద్దించాలి

విశాలాంధ్ర - ఆదోని : రాయలసీమలో జిల్లా కేంద్రాలను కలుపుతూ నూతన రైలును నడిపి ప్రజలకు మెరుగైన సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో 7, 8 తేదీల్లో పట్టణ ప్రజల నుంచి సంతకాల సేకరణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని 9న సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ దగ్గర పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి స్టేషన్ మాస్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు, పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావిరాజు అన్నారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సర్కిల్ లో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాయచూర్ నుంచి ఆదోని మీదుగా కాకినాడకు వరకు రాకపోకలు ఉండేవని,రాయచూర్ నుండి సికింద్రాబాద్ వరకు నడుస్తున్న రైలును గుంతకల్ నుండి వయా ఆదోని రాకపోకలు కొనసా గించాలని, గుంతకల్ నుంచి డోన్ మీదుగా రాకపోకలు నడుస్తున్న ప్యాసింజర్ రైలును నంద్యాల వరకు కొనసాగించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి కుమారస్వామి, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి వెంకన్న, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కొత్తూరు గంగన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కార్యదర్శి బస్తాపురం గోపాల్, మదిరి ఎల్లప్ప, స్వామి అంజనప్ప పాల్గొన్నారు.

ఆ.. గ్రామానికి వ్యవసాయ బోర్లే మంచినీటికి ఆధారం

విశాలాంధ్ర- చిప్పగిరి: మంచినీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు నంచర్ల గ్రామ స్తులు. నంచర్ల గ్రామానికి ఎలాంటి మంచినీటి సౌకర్యం లేకపోవడంతో గ్రామలోని బోర్ల ద్వారా మంచినీటి సమస్యను పరిష్కరిస్తున్నారు. అయి నప్పటికీ సంబంధిత అధికారుల అల సత్వంతో మంచినీటి సమస్యను సృష్టిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నంచర్ల గ్రామానికి ఎలాంటి మంచినీటి సౌకర్యం లేనందున గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ బోరు, బావులను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంచర్ల గ్రామంలో ప్రజలకు కావ లసిన నీటి వసతి ఉన్నప్పటికీ సంబంధిత అధికా రులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ కృత్రిమ మంచి నీటి సమస్య సృష్టిస్తున్నారని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులు మాత్రం గ్రామం వైపు కన్నెత్తి చూడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటు ప్రజా ప్రతినిధులు, అధికారులు గ్రామ ప్రజ లను ఏ మాత్రం పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గ్రామం లోని ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి గ్రామంలోకి మంచినీటి సరఫరా అయ్యే పైపులైనుకు మరమ్మత్తులు చేయకపోవడంతో మంచినీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నమన్నారు. మంచినీటి సమస్యపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికి వారి వారి సొంత పనులలో నిమగ్నమై గ్రామ ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు మంచినీటి సమస్యపై స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-హొళగుంద: మండల కేంద్రమైన హొళగుందలో శనివారం అహలె హదీస్ పెద్ద మసీదు నుండి 7.15 నిమిషాలకు ముస్లిం మత పెద్దలు, ఆయా మసీదుల ముతవల్లీలు, మౌల్ వీలు, ఇమామ్ మరియు మౌజనులు, ముస్లిం సోదరులు, బాల బాలికలు, మహిళలు అల్లాను ప్రార్థిస్తూ పురవీధుల్లో ఊరేగింపుగా ఈదుగాకు చేరుకున్నారు. ఈద్గాలో ముస్లిం సోదరులకు మౌల్వి హబీబుల్లా జా మై నమాజ్ చేశారు. ఆహ్ లే సున్నతులు జమాత్, రాజా నగర్ లోని దూదేకుల అహలేసున్నతుల్ జమాత్ ఆధ్వర్యంలో ఆయా మసీదుల నుండి అల్లాను ప్రార్థిస్తూ ఈదుగా చేరుకొని ముస్లిం సోదరులు సామూహిక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లింలను ఉద్దేశించి మౌలి వి సమీయుల్లా జామ యి ఉపన్యాసిస్తూ దైవ ప్రవక్త ఇబ్రహీం తన కుమారుడి ఇస్మాయిల్ను అల్లా పేరుట బలిదానం చేయడానికి సిద్ధం కాగా అందుకు అల్లా ఇబ్రహీం భక్తిని ఎంతగానో మెచ్చుకొనిస్వర్గం నుండి మేకను దింపి బలి ఇవ్వగా అదే త్యాగ బలిదానానికి బక్రీద్ పండుగ అని అన్నారు. ముస్లిం సోదరులు అందరూ దేశ సమగ్రతకు కట్టుబడి ఉండాలని, దేశ అభివృద్ధికి కృషి చేయాలని శాంతి సామరస్యంతో మెలగాలని ఉద్బోధించారు. దైవప్రవక్త ఇబ్రహీం 5000 సంవత్సరాల క్రితం చేపట్టిన త్యాగ బలి దానాన్ని స్మరిస్తూ అహంభావాన్ని విడనాడాలని బలహీనులకు మద్దతుగా నిలువాలని కోరారు. పేద ప్రజల పట్ల ఆదరణ, దయ, జాలి చూపుతూ వారికి అన్ని విధాల సహాయం అందించాలని అప్పుడే మానవ సంబంధాలు మెరుగుపడతాయని అన్నారు. తల్లిదండ్రుల పట్ల కుటుంబ సభ్యులు విధేయులుగా ఉండాలని మహిళను గౌరవించాలని పిల్లల పట్ల ప్రేమ అనురాగంతో చూడాలని వృద్ధులను ఎల్లవేళలా గౌరవించి తగిన మర్యాదలతో చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముస్లిం సోదరులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జంతుబలి దానాలు ఇవ్వాలని అందరినీ ప్రేమించాలని కోరారు. దైవ ప్రవక్తలు ఇబ్రహీం, ఇస్మాయిల్, మొహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అడుగుజాడల్లో నడవాలని కురాన్ బోధనలకు అనుగుణంగా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. మద్యపానం, మట్కా, గుట్కా వ్యభిచారం, జూదం వంటి దుచ్చటాలకు దూరంగా ఉండి కుటుంబాలను మంచిగా చూసుకోవాలని కోరారు. ప్రపంచ శాంతి కోసం, వర్షం సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు కళకళలాడాలని, ప్రపంచ, దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సామరస్యంతో, కరోనా వ్యాధికి బలికాకుండా చూడాలంటూ అల్లాను ప్రార్థించారు. బక్రీద్ పండుగ సందర్భంగా బంధుమిత్రులకు, ప్రజలకు, ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. రంగురంగులతో విద్యుత్ దీపాలతోమసీదులను అలంకరించారు. పండుగలు ఎలాంటి సంఘటన జరగకుండా సీఐ, ఎస్సై దిలీప్ కుమార్, శ్రీనివాస్, చంద్ర భారీ పోలీస్ బందోబస్తునిర్వహించారు. బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగింది. ఈద్గా ప్రార్థనలో మౌల్ద్ వీలు కె.హబీబుల్లా, టి.సమీయుల్ల, జూబే ర్, ఎం కిఫాయుతుల్ల, జాల్వాదిఫాతీర్, తో్రిసమీయుల్ల, టి.ప్పు, మాజ్, ముత వల్లీలు, ముస్లిం మత పెద్దలు, మహిళలు సామూహిక ప్రార్థనలో భారీ సంఖ్యలో పాల్గొన్నారు మండలంలోని అన్ని గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ ను ఘనంగా జరుపుకున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలం

విశాలాంధ్ర -పత్తికొండ: ప్రజా సమస్యలను పరిష్కరించ డంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫల మయ్యాయని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య విమర్శించారు. శనివారం మండలంలోని కొత్తపల్లిలో సీపీఐ శాఖ మహాసభలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పార్టీ పతాకాన్ని జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశానికి ప్రమాదకరంగా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టారని, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన ఏ ఒక్క హామీని నెరవేర్చింది లేదన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావస్తుందని రైతులు పంటలు సాగు చేసుకునేందుకు అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేల రూపాయలు జమ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ఉద్యమాలు చేపట్టే ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. మూడేళ్ల సారి సీపీఐ మహాసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సిపిఐ శతవసంతాలను పురస్కరించుకొని జిల్లావ్యాప్తంగా శాఖ మహాసభలు, మండల మహాసభలు ఘనంగా నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. అనంతరం కొత్తపల్లి గ్రామ సీపీఐ సీనియర్ నాయకులు బొజ్జప్ప, మద్దిలేటిలను సన్మానించారు.

నూతన కమిటీ ఎన్నిక: కొత్తపల్లి సీపీఐ శాఖ నూతన కార్యదర్శిగా కలపరి హనుమంతు, సహాయ కార్యదర్శిగా కట్టి గౌరక గోపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కారుమంచి, నాయకులు గిడ్డయ్య గౌడ్, బొజ్జప్ప, మద్దిలేటి, రామాంజనేయులు, జోహారాపురం కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఈద్ ఉల్ అజ్హా ముబారక్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: ఈ పవిత్ర ఈద్ ఉల్ అజ్హా పర్వదినాన్ని పురస్కరించుకొని, దేశంలోని సమస్త ముస్లిం సోదరులు, సోదరీమణులకు, మిత్రులు, ప్రజలందరికీ హృదయపూర్వక తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు, హైదరాబాద్ వక్ఫ్ పరిరక్షణ, సమన్వయ కమిటీ, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ లీగల్ సెల్ చట్టం, మానవ హక్కులు, సమాచార హక్కు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయవాది మొమిన్ రోషన్ జమీర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈద్ ఉల్ అజ్హా త్యాగం పండుగగా భావించబడుతుంది. ఇది ప్రవక్త హజ్రత్ ఇబ్రాహీం వారు అల్లాహ్ సబ్‌హానాహువ తాయాలాకు చూపిన అపారమైన విశ్వాసం, విధేయత, త్యాగంకు గుర్తుగా జరుపబడే పవిత్ర దినం. ఈ దినం మనందరిలో ఐక్యత, దయ, సేవా భావన వంటి మానవతా విలువలను బలపరచు తుందన్నారు. ఈద్ మీ కుటుంబానికి శాంతి, ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధి తీసుకురావాలన్నారు.

సమస్యలను త్వరగా పరిష్కరించాలి

విశాలాంధ్ర బనగానపల్లె: ప్రజల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. శనివారం రాత్రి బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది.

ఎన్‌ఎంఎంఎస్‌లో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర - నందవరం: ముగతి ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులు ఎన్‌ఎంఎంఎస్ 2024లో పరీక్షల్లో సత్తా చాటారు. పాఠశాలలోని 12 మంది విద్యార్థులు 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాలు, ప్రతి సంవత్సరం రూ.12 వేలు చొప్పున మొత్తం రూ.48 వేలు స్కాలర్‌షిప్‌గా పొందబోతున్నారు. విద్యార్థులకు మంచి భోధన అందించిన ఉపాధ్యా యులు కె.వరలక్ష్మి, ఎ.మాధవి లత, ఎస్.పరుశురాముడు మెంటార్లు విద్యార్థులకు వంద రోజులకుపైగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ ఎ.చంద్రశేఖర్ శిక్షణకు అన్ని విధాల సహకారం అందించారన్నారు. ఎన్‌ఎంఎంఎస్ ప్రతిభ కనబరిచిన సరోదే శ్రీవర్ష, జి.వీరేష్, ఎం.మధుసూదన్, గొల్ల భార్గవి, గణచారి ఆకాష్, చాకలి శిరీష, వడ్ల వైష్ణవి, బోయ శేఖర్, గొల్ల విజయ్ కుమార్, చాకలి తారకేష్, ఈడిగ వెన్నెలను అభినందించారు.

ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలి : పీఠాధిపతులు

విశాలాంధ్ర - ఆస్పరి : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత, భక్తి భావాన్ని అలవర్చుకున్నప్పుడే శాంతియుత సమాజం నెలకొంటుందని శ్రీ శంకరానంద సరస్వతి మహా సంస్థానం, శ్రీ శారద దత్తపీఠం పీఠాధిపతులు శ్రీ విద్యాభినవ సుబ్రహ్మణ్య భారతి మహాస్వామి, శ్రీ 1008 సుదర్శన ఆశ్రమ స్వామి, అఖిలభారత దండి పీఠాధిపతులు శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య స్వామీజీలు అన్నారు. శనివారం మండల పరిధిలోనే హలిగేర గ్రామ కొండల్లో కొలువైన నల్లగుట్ట శ్రీ కుర్మా క్షేత్రంలో శ్రీ కూర్మా నారాయణ 12 వ జయంతి మహో త్సవాలను ఆలయ నిర్వహకులు నరేష్, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయంలో ఉదయం స్వామివారికి క్షీరాభిషేకం, చందనాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకరణ అనంతరం శ్రీ లక్ష్మీ అష్టోత్తర సహిత, శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం తో విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం పల్లకి మహోత్సవం, నాగదేవతల పుట్టలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రాచీనమైన రావి వృక్షమునకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 18 మంది పీఠాధిపతిలు కూర్మ జయంతి ఉత్సవాలలో పాల్గొని భక్తులకు ఉపదేశాన్ని ఇచ్చారు. అన్నమాచార్య సేవా ట్రస్ట్ సంస్కృత తెలంగాణ వారిచే అన్నమయ్య సంకీర్తన, సాంప్రదాయ కోలాటాలతో నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జయంతి ఉత్సవాల్లో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వీరభద్ర గౌడ్ ప్రత్యేక పూజలు : నల్లగుట్ట శ్రీ కూర్మా క్షేత్రంలోని శ్రీకూర్మ జయంతి మహోత్సవాలకు ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కుర్మా నారాయణ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం 18 పీఠాధిపతుల స్వామీజీలను విశిష్ట వ్యక్తులను కలుసుకుని వారి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో మంచి వర్షాలు కురిసి పంటలు బాగా పండి రైతులు, ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఆస్పరి, ఐనకల్లు ప్రధాన రహదారి నుండి కూర్మ నారాయణ దేవాలయం వరకు ప్రస్తుతం గ్రావేల్ రోడ్డు వేయిస్తానన్నారు, అనంతరం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి భక్తుల సౌకర్యార్థం బీటీ రోడ్డును వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పరమ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శేషాద్రి నాయుడు, యూత్ నాయకులు సతీష్ కుమార్, మేకల రంగనాథ్, చైర్మన్ బసవరాజు, వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రాజ్ కుమార్, మధు, యుగంధర్, రామాంజనేయులు, ఎల్లప్ప, ఈరన్న నాయుడు, ఉచ్చిరప్ప యాదవ్, నాగరాజు, జనసేన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తంగరడోణలో సీపీఐ శాఖ మహాసభ

విశాలాంధ్ర - ఆస్పరి: మండల పరిధిలోని తంగరడోణ గ్రామంలో సీపీఐ గ్రామ శాఖ సమావేశాన్ని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. ముందుగా గ్రామ ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వ హించారు. ఈ మహాసభకు ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని, సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రయ్య, సీపీఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల నుండి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని నినదించిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా వేదవతి ప్రాజెక్టును 8 టీఎంసీ సామర్థ్యంతో నిర్మించాలన్నారు. రాష్ట్రంలోనే కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి రాజశేఖర్, గ్రామ శాఖ కార్యదర్శి నల్లన్న, ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు బడేసాబ్, రంగన్న, సీపీఐ నాయకులు రామాంజనేయులు, రాముడు, నాగరాజు, శేషప్ప, వెంకటేశు, ఓబులేసు, డీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు రంగప్ప, ఏఐవైఎఫ్ మండల నాయకులు సురేషు, రాజు, ఏఐఎస్‌ఎఫ్ మండల నాయకులు పులికొండలు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర - పెద్దకడ బూరు: మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాల నుంచి 12 మంది విద్యార్థులు ఎన్‌ఎం ఎస్‌ఎస్ స్కాలర్ షిప్‌కు ఎంపి కైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రంగన్న తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రణీత్ కుమార్, సాయి అక్షయ, అర్చన, పార్థు, రాజు, రామ్ చరణ్, మోషన్న, వీరేంద్ర రెడ్డి, కైలాస్ నాథ్, గాయత్రి, ఖాజా బాషలు ఎన్‌ఎంఎస్‌ఎస్ పరీక్ష నందు ఉత్తీర్ణత సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు తెలిపారు. వీరికి ప్రతి ఏడాది రూ.12 వేల రూపాయలు చొప్పున నాలుగేళ్ల పాటు స్కాలర్‌షిప్ లభిస్తుందన్నారు. ఎన్‌ఎంఎస్ ఎస్‌లో ఎంపికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రైతులు పొలాల్లో భూసార పరీక్షలు చేసుకోవాలి

విశాలాంధ్ర - పాములపాడు : రైతులు తమ పొలాల్లో భూసార పరీక్షలు చేసుకోవాలని వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ సుధాకర్ తెలిపారు. మండల పరిధిలో లింగాల,ఇస్కాల గ్రామాలలో వికసిత కృషి సంకల్ప అభియాన్ అవగాహన కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డాక్టర్ సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు భూసార పరీక్షలు చేసుకోవాలని వాటి ఆధారంగా ఎరువులు, పశువుల ఎరువులు, పచ్చిరొట్టి ఎరువులు వాడుకోవాలి.పశు వుల ఎరువు వాడడం వల్ల పంటల్లో రోగ నిరోధక శక్తి పెరిగి అధిక దిగుబడిలు రావడానికి అవకాశం ఉందని వారు తెలిపారు.చిరుధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు.కేంద్రం వనరుల వ్యవసాయ శాఖ అధికారి హేమలత మాట్లాడుతూ పంటల మార్పిడి వలన అధిక దిగుబడిలో వస్తాయని తెలిపారు. మొక్కజొన్న,మినుములు,కంది పంటలలో చీడ పీడల నివారణ చర్యల గురంచి, వాటి తట్టుకునే విత్తన రకాలను గురంచి తెలియజేశారు.ఈ కార్యాక్రమంలో లింగాల ఉప సర్పంచ్ రంగస్వామి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు నిర్మాణానికి రైతులు సహకరించాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె బైపాస్ రోడ్డు నిర్మాణంతో బనగానపల్లె పట్టణం రూపు రేఖలు మారిపోతాయని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బైపాస్ నిర్మాణం కొరకు రైతులందరూ సంపూర్ణ సహకారం అందించి పనులు సజావుగా జరిగేలా తోడ్పాటునివ్వాలని రైతులను కోరారు. శనివారం నాడు స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బి.నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బైపాస్ కొరకు భూములు కోల్పోతున్న రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి రైతుల సమస్యలను సావధానంగా విన్నారు. బత్తులూరుపాడు గ్రామంలో భూములు కోల్పోతున్న రైతులు బకాయిలు సకాలంలో చెల్లించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్ఈ శ్రీధర్, డీఈ సునీల్ కుమార్ రెడ్డి, ఏఈ ఉసేని రైతులు, రెవెన్యూ అధికారులు మురళీమోహన్ రెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సప్లిమెంటరీ ఫలితాల్లో నారాయణ ప్రభంజనం

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్: సప్లిమెంటరీ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన కర్నూలు నారాయణ విద్యా సంస్థల విద్యార్థిని, విద్యార్థులు జూనియర్ బైపిసి నందు ఎమ్. సహార 436 మార్కులు, జి.సరియు 436 మార్కులు, షేక్ బొంతల సనా 436 మార్కులు, ఎరమ్ రక్షాన్ 436 మార్కులు, షేక్ నసిఫా 436 మార్కులు, పోతినేని యషిత 436 మార్కులు సాధించారు. అంతేకాకుండా 435 మార్కుల పైన విద్యార్థి, విద్యార్థినిలు టీ. సతీష్ రెడ్డి, కె. అభినయ, హురియా ఫలక్, ఎన్. మొహమ్మద్ రోహైల్, జి.వసంతి, జి.సాత్విక, బి.శ్రావ్యశ్రీ, షేక్. ఆయిషా సిద్దికా, కె.వర్షిత, ఎస్.శేష్ ప్రీతి, షేక్ హుమేరా ముస్కాన్, రమ్య హర్షిత దాలు, షేక్. ఫాతిమా అఫ్రీన్, ఎం.సఫియా షేరీన్, కె.సాయి శ్రీగౌరి, షేక్ షహిరా, షేక్ ఫర్హా తబస్సుమ్ అత్యున్నత మార్కులు సాధించారు. ఈ సందర్భగా కర్నూలు నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులును, అధ్యాపకులను కళాశాలల నిర్వాహకులను అభినంచారు.

శ్రీ చైతన్య విజయప్రస్థానం.. ఇంటర్ ప్రథమ సంవత్సర సప్లమెంటరీ పరీక్షా ఫలితాలలో శ్రీ చైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచారని శ్రీ చైతన్య కళాశాళల ఎ.జి.ఎమ్. మురళీకృష్ణ పత్రికా ప్రకటనలో తెలిపారు. జూనియర్ ఎంపీసీ విభాగంలో బి.యశస్విని 467 మార్కులతో జిల్లాలో ప్రథమ మార్కును కైవసం చేసుకున్నారని తెలిపారు. కె.హర్శిత 466 మార్కులు, జి.అభిలాష్ 466 మార్కులు, ఎ.మరియమ్మ 466 మార్కులు, ఎం.ముజాహిద్ 466 మార్కులు, మనియార్ సమ్రీన్ బేగం 466 మార్కులు, ఎమ్. లిఖిత 466 మార్కులు, జి.లావన్య 466 మార్కులు, ఎస్.దేవవర్శిని రెడ్డి 466 మార్కులు, డి.గౌరి ప్రశాంత్ 466 లాంటి ఎన్నో ఉత్తమ మార్కులు సాధించారని తెలిపారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - మహానంది : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చుకుంటూ యోగాను దైనందిన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పిలుపునిచ్చారు. శనివారం మహానంది పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2 వేల మందిచే నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెల రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఊరు వాడా యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేసి సంపూర్ణ ఆరోగ్యం, ప్రశాంతతను అలవర్చు కోవాలన్నారు. యోగాను దైనందన జీవితంలో భాగస్వామ్యం చేసుకోవడానికి యోగా ఫర్ వన్ ఎర్త్ - వన్ హెల్త్ అనే నినాదంతో యోగా మాసోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. నిత్యం యోగాసనాలు వేయడం ద్వారా అనేక రుగ్మతలను దూరం చేసుకునేందుకు వీలుంటుందని కలెక్టర్ తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర విజన్ లో భాగంగా ప్రతి ఒక్కరూ ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని అందులో ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన శ్రీశైల దివ్యక్షేత్రంలో, మహానంది, అహోబిలం, బెలుం గుహలు, వచ్చర్ల జంగిల్ క్యాంప్‌లో యోగా కార్యక్రమాలు నిర్వహించుకునేలా పకడ్బందీ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న మాస్టర్ ట్రైనర్స్ లచే జూన్ 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున 8 లక్షల మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శారీరికంగా, మానసికంగా ఉల్లాసంగా ఉండడానికి మన జీవన విధానంలో యోగాను నిత్య కృత్యం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎంతో అనుభవజ్ఞులైన యోగ గురువులు ఉన్నారని అందులో మొదటి (కర్టెన్ రైజర్స్) రోజున నేచర్ క్యూర్, శ్రీశైలంలో పతాంజలి టీమ్, మహానంది క్షేత్రంలో రామచంద్ర మిషన్ కు చెందిన యోగ గురువుల ద్వారా సాధన చేయడం జరిగిందని కొత్తగా యోగ చేసే వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్ద ఎత్తున విజయవంతం చేయడానికి కృషిచేసిన జాయింట్ కలెక్టర్, మహానంది దేవస్థానం సిబ్బంది, జిల్లా అధికారులకు యోగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా యోగానంద కార్యక్రమాలతో పాటు గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో మూడు కేటగిరీలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహానంది ఆలయ ప్రాంగణంలో ఎంత పెద్ద ఎత్తున యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు రామచంద్ర మిషన్ యోగా గురువు ఆషా, బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనం, సేతు బందాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనవ, పవనము క్తాసనవ, అర్థ చక్రాసనం, శలభాసనవ, ఉష్ట్రాసనం, పాదహస్తానము, దండాసనవ తదితర ఆసనాలను వేయించారు. కపాలభాతి, అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో మహానంది దేవస్థాన కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరెడ్డి, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, పలువురు జిల్లా అధికారులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది, సేవకులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, సత్యసాయి ధ్యాన మండలి సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు, యాత్రికులు తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

అర్జీల పరిష్కారం కోసం 1100కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: జూన్ 09వ తేదీ సోమవారం కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వెబ్‌సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.